రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ రూరల్ : వెంకటాద్రిపాలెంలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 29: మండలంలోని వెంకటాద్రిపాలెంలో తాజా మాజీ సర్పంచ్ నేతృత్వంలో నిర్మించతలపెట్టిన కోదండరామాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాలను నిర్మించడం హర్షనీయమన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేతో వేదపండితులు నవధాన్యాలను పూజల్లో వేయించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య యాదవ్, రైతు బంధు మాజీ మండలాధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ బారెడ్డి నాగమణిఅశోక్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు, రవీందర్‌నాయక్, సైదాచారి, శేఖర్, వీరయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచుకు పరామర్శ

మిర్యాలగూడ : వేములపల్లి మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ ఇటీవల ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం మల్లయ్య యాదవ్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను కోరారు. ఆయన వెంట రైతు బంధు సమితి మాజీ జిల్లా కమిటీ మెంబర్ చౌగాని భిక్షంగౌడ్, బీఆర్ఎస్ వేములపల్లి మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జడ మట్టయ్య యాదవ్, సందీప్ ఉన్నారు.

తిమ్మాపూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా శ్రీశైలంయాదవ్

శ్రీశైలంయాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న డీసీఓ

నేరేడుగొమ్ము(చందంపేట), ఫిబ్రవరి 29 : మండలం తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్‌పై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. పీఏసీఎస్ చైర్మ ముక్కమల బాలయ్య చైర్మన్‌గా కొనసాగుతున్నారు. పలువురు డైరెక్టర్లు ఆయనపై గురువారం అవిశ్వాస తీర్మానాణాన్ని ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో గురువారం పోలేపల్లి స్టేజి వద్ద ఉన్న తిమ్మాపురం పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో గాగిళ్లాపురం గ్రామానికి చెందిన డైరెక్టర్ కొండ్ర శ్రీశైలంయాదవ్‌కు అనుకూలంగా మొత్తం 13 మంది డైరెక్టర్లలో 10 మంది చేతులు ఎత్తడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. ఈ మేరకు డీసీఓ కిరణ్‌కుమార్ పీఏసీఎస్ చైర్మన్‌గా నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ రాజు, డైరెక్టర్లు సత్తి రెడ్డి, వీరారెడ్డి, లింగమయ్య, కొండ్ర బలరాం, సాయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ ఆందోళన

నకిరేకల్ :శ్రీచైతన్య పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

నకిరేకల్, ఫిబ్రవరి 29 : నకిరేకల్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల పెట్రోల్ బాటిల్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులపై ప్రశ్నించిన వారిని దుర్భాషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సం ఘం నాయకులు పొడిచేటి సింహాద్రి, నోముల గణేశ్, పోతేపాక గౌతమ్, బండి శ్రీను, తూముల సుధీర్, ఎస్‌కే నజీర్, బాబా, మహేశ్, భరత్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి ఆదరణ

- ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

జ్యోతిలక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీపీ , సిబ్బంది

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 29 : అంకిత భావంతో పని చేసే ఉద్యోగులకు ప్రజల్లో ఆదరరణ ఉంటుందని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి అన్నారు. ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి బదిలీపై వెళ్తుండడంతో గురువారం ప్రజా ప్రతినిధులు, తోటి ఉద్యోగులు వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే మిర్యాలగూడ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన శేషగిరి శర్మను సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకుడు కరుణాకర్‌రావు, ఎంఈఓ బాలాజీ నాయక్, పీఆర్ఏఈ చిల్లంచర్ల ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ పాల్గొన్నారు.

చెర్వుగట్టు ఆలయాల హుండీ లెక్కింపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 29 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీని గురువారం లెక్కించారు. గుట్ట కింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ. 3,92,160 గుట్ట పైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ.14,71,520 మొత్తం కలిపి 16 రోజులకు రూ.18,63,680 వచ్చినట్లు తెలిపారు. గతేడాది 2023 స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో హుండీ ఆదాయం 20 రోజులకు రూ.24,56,100 ఆదాయ వచ్చినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈఓ నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది

★బొల్లెద్దు లింగయ్య, S/o. ముత్తయ్య, శ్రీనగర్ కాలనీ, నల్లగొండ నివాసికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ (No. 6402/2022) TSRTC బస్సులో నల్లగొండ నుండి హైదరాబాద్‌కు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర: 9848861650.
NT-NLG

పోయినది

★మర్రిపల్లి రమాదేవి D/o మర్రిపల్లి మల్లయ్య, R/o నాగారం, మం॥ నాగారం, జిల్లా సూర్యాపేట అను పేరు గల YSR హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర॥. సెల్: 9704976399
NT-0000

CHANGE OF NAME

★I, SRILATHA DANDAM, W/o. Venkatesh Dandem, R/o. H.No. 4-125, Mahadevpur, Bibi Nagar, Yadadri Bhuvanagiri-508 126. Changed My Name as "SRILATHA DANDEM".
NT-328052

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777030 | భువనగిరి : 9182777030
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777030 | తుంగతుర్తి : 9182777030

నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతా

- దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్
- పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కట్టకొమ్ముతండాలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, ఫిబ్రవరి 29 : నియోజకవర్గంలోని అన్ని రంగాల్లో అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. మండలంలోని కట్టకొమ్ముతండా, గుడ్డి లచ్చాతండా, ముదిగొండ, జర్పులతండా, పాత్లావత్‌తండాల్లో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ముదిగొండలో రూ. 6 లక్షలతో పైప్‌లైన్, జర్పులతండాలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పడ్మట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్నారు. వివిధ సైన్స్ మోడల్ చూసిన ఎమ్మెల్యే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. పాఠశాల ఆవరణలో మనం-మన బడి ఫౌండేషన్ సభ్యులు, పూర్వ విద్యార్థుల సమక్షంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, పీఆర్ఏఈ శంకర్, కొర్రరాంసింగ్, మాజీ సర్పంచులు,శివయ్య, నర్యా, గోవిందు పాల్గొన్నారు.

నేడు చందంపేటలో ఎమ్మెల్యే పర్యటన

చందంపేట, మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జర్పుల బద్యానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చందంపేట మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లి, పాత కంబాలపల్లి, రేకులగడ్డ, చిత్రియాల, పెద్దమూల, గాగిళ్లాపురం, గన్నెర్లపల్లి,మానావత్‌తండాల్లో సీసీ రోడ్డు, నూతన గ్రామంచాయతీ, అంగన్‌వాడీభవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హాలియా మున్సిపాలిటీలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

- కాంగ్రెస్‌కు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు

హాలియా మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా చెయ్యి ఎత్తిన కౌన్సిలర్లు

హాలియా, ఫిబ్రవరి 29 : హాలియా మున్సిపాలిటీ హస్తగతమైనది. హాలియా మున్సిపల్ చైర్పర్సన్, వైస్‌చైర్మన్లపై వారం రోజుల క్రితం కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య గురువారం ఓటింగ్ నిర్వహించారు. సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లతో పాటు ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కండువా కప్పుకొన్న ఇద్దరు కౌన్సిలర్లు అన్నెపాక శ్రీను, ప్రసాద్ నాయక్‌తో పాటు ఉన్న మరో ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు వర్రా వెంకట్ రెడ్డి, నల్లబోతు వెంకటయ్య సైతం అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చెయ్యి ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. హాలియా మున్సిపల్ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ అవిశ్వాస తీర్మానంపై చర్చకు హాజరుకాలేదు. అవిశ్వాస తీర్మానానికి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ ఉన్వర్ అలీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో విశ్వకర్మ యోజన దరఖాస్తుల పరిశీలన

కంపసాగర్ లో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ఆవుల మమత, సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు

త్రిపురారం, ఫిబ్రవరి 29 : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పత్రాల పరిశీలన గురువారం మండలంలోని కంపసాగర్, కామారెడ్డిగూడెం, కొణతాలపల్లి గ్రామాల్లో సీఎస్‌సీ నిర్వాహకులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆన్‌లైన్ లోపరిశీలన చేశారు. అతిత్వరలోనే గ్రామాల్లో విచారణ తరువాత లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగలకు రిమాండ్

- పార్కింగ్ చేసిన వాహనాలే లక్ష్యంగా చోరీలు
- రూ.4 లక్షల నగదు, కారు స్వాధీనం

నల్లగొండలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

నీలగిరి, ఫిబ్రవరి 29 : పార్కింగ్ చేసిన వాహనాల్లో చోరీకి పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి కారు, 4 లక్షల నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు కేసు వివరాలు వెల్లడించారు. ఈనెల 29న ఉదయం మిర్యాలగూడ మండలంలో కోదాడ నుంచి జడ్చర్ల జాతీయ రహదారిలోని బాదలాపురం బస్టేజ్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా ఎర్టిగా కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అద్దాలు పగులగొట్టేందుకు వాడే పనిముట్లు, కొంత నగదు లభించిం ది. అనంతరం వారిని విచారణ చేయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఆసక్తికర విషయాలు చెప్పారు. నెల్లూరు జిల్లా కప్రాలతిప్ప గ్రామానికి చెందిన పిట్ల మహేశ్, ఆవుల రాకేశ్ డబ్బు సులభంగా సంపాదించాలనే పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. జనవరి 31న పెద్దవూర మండలం చిన్నగూడెం గ్రామానికి చెందిన రావుల శంకర్ తన గొర్రె పిల్లలను టాటాఎస్‌లో మిర్యాలగూడ మండలం అవంతీపురం సంతలో విక్రయించగా రూ.97 వేలు వచ్చాయి. వాటిని తుండవాలో కట్టి వాహనం డిక్కీలో పెట్టి మిర్యాలగూడ ఎఫ్‌సీఐ సమీపంలోని హోటల్ వద్ద భోజనం చేస్తున్నాడు. ఈ క్రమంలో వాహనం క్యాబిన్ డిక్కీ అద్దాలు పగులగొట్టి అందులో నగదును ఎత్తుకెళ్లారు. దాంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే మిర్యాలగూడ వన్‌టౌన్ ,టూటౌన్ పరిధిల్లో చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. సమావేశంలో సీఐ వీరబాబు, ఎస్ఐ సతీశ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. మరొకరి తీవ్ర గాయాలు

హాలియా, ఫిబ్రవరి 29 :అనుముల మండలం శ్రీనాథపురం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ సతీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం ఊట్కూర్ గ్రామానికి చెందిన నర్సింగ్ శేఖర్(36), నర్సింగ్ రాములు(48) బుధవా రం శేర్‌లింగోటంలో శుభ కార్యానికి బైక్‌పై వెళ్లి తిరిగి ప్రయాణమయ్యారు. అదే సమయంలో నల్లగొండ నుంచి హాలియా వైపు వస్తున్న షిఫ్ట్ కారు బీపీడీ కాలేజీ సమీపంలో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా రాములుకు తీవ్రగాయాలయ్యాయి. రాములు హైదరాబాద్‌లో ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మృతుడి సోద రుడు పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

చిట్యాల, ఫిబ్రవరి 29 : చిట్యాల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల గ్రంథాలయానికి బాల సాహితీవేత్త, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గురువారం పుస్తకాలను అందజేశారు. బంతిపూలు, బహుమతి వంటి తాను రాసిన పుస్తకాలతోపాటు బాల చెలిమి వారి ఉమ్మడి 10 జిల్లాల పిల్లల కథల పుస్తకాలతోపాటు మరికొన్ని బాల సాహిత్య పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డికి అందజేశారు. పాఠశాలకు పుస్తకాలను అందజేయటం పట్ల ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డిని అభినందించారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, ఫిబ్రవరి 29 : సద్గురు సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను గురువారం క్లాక్ టవర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ బోధనలు అందరికీ ఆమోద యోగ్యకరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ మాతృ నాయక్, పీఆర్ ఈఈ శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేశ్, ఉన్నారు.

కనకదర్గ ఆలయంలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 29 : మండలంలోని గోగువారిగూడెంలో కనకదుర్గ దేవి, సరస్వతీదేవి, లక్ష్మిదేవి, ముత్యాలమ్మ ఆలయాల్లో గురువారం వైభవంగా దేవతా మూర్తులకు ప్రాణప్రతిష్ఠ చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ్ల మట్టయ్య చౌదరి, ఆలయ కమిటీ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ రాయితీ

నకిరేకల్, ఫిబ్రవరి 29 : పట్టణ పురపాలక ప్రజలకు 2022-23 వరకు ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ రాయితీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 10 శాతం మాత్రమే బకాయిలు చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. (ఓటీఎస్) వన్ టైమ్ స్కీమ్ మార్చి 31 వరకు ఉంటుందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంతకు ముందే చెల్లించిన వారికి అడ్వాన్స్ రూపంలో రానున్న ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 29: మండల కేంద్రంలో నిర్మిస్తున్న కేజీబీవీ నిర్మాణ పనులను ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయని, పనులు ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న ఇప్పటివరకు పూర్తి కాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవనాన్ని వేగంగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీశ్ రంగానాయక్, గణేశ్, బ్రహ్మం, గోపి, సర్దార్, గోపిచంద్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 29 : మండలంలోని ప్రజలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని ఏపీఓ సూరానాయక్ అన్నారు. అడవిదేవులపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ఆయన పరిశీలించారు.

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

నందికొండ, ఫిబ్రవరి 29 : నందికొండ 5వ వార్డుకు చెందిన ఎడవల్లి సుజాత కల్యాణ లక్ష్మి చెక్కు మంజూరైంది. సంబంధిత చెక్కును లబ్ధిదారురాలికు కౌన్సిలర్ రమేశ్‌జీ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావొస్తున్న ప్రభుత్వం కల్యాణలక్ష్మి మంజూరుచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది ఆరోపించారు.

చెక్కును అందిస్తున్న రమేశ్ జీ

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి


నీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి.

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 29 : గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయన వెంట మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రవణ్‌కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ, పసుపులేటి కృష్ణ, పెద్దిరెడ్డి, గడ్డం సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగు, సాగుకు నీటిని విడుదల చేయాలని వినతి

నందికొండ: ఎండిపోతున్న పొలాలకు సాగుకు నీరును ఏఎమ్మార్పీ, వరద కాల్వల ద్వారా నీటిని విడుదల చేయాలని రైతు సంఘాల నాయకులు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని నందికొండలో ఆయన నివాసంలో కలిసి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న రోజుల్లో రైతులు ఏనాడు తమకు నీరు కావాలని కొరలేదు, ముందస్తుగానే రైతులకు కావాల్సిన సాగు, తాగు నీటని బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. సాగర్ నియోజకవర్గంలో 10 వేల ఎకరాల పై చిలుకు పండ్ల తోటలు నీరు లేక ఎండిపోతున్నాయని, బోర్ల కింద వేసిన వరి పంటలు కోత దశలో నీరు లేక ఎండి పోతున్నాయన్నారు.

కార్యక్రమంలో కూన్‌రెడ్డి నాగిరెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, దొంతాల నాగార్జున, నాయకులు నరేశ్, భీమా, జ్యోతిరామ్ పాల్గొన్నారు.

పెద్ద మునిగల్‌లో శివాలయం నిర్మాణానికి భూమి పూజ

- పూజల్లో పాల్గొన్న మాజీ ఎ మ్మెల్యే రవీంద్రకుమార్

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న రవీంద్రకుమార్

నేరేడుగొమ్ము(చందంపేట), ఫిబ్రవరి 29 : నేరేడుగొమ్ము మండలంలోని పెద్ద మునిగల్‌లో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు రవీంద్రకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కేతావత్ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, కేతావత్ రవీందర్, ఆరెకంటి రాములు, పల్స వెంకటయ్య, వడ్త్య బాలు, మాజీ సర్పంచ్ పంబాల అంజయ్య, కుంభం నరేశ్‌గౌడ్, చెన్నా, జగన్, రాములు, యుగేంధర్‌రెడ్డి, అమిందర్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

కనుల పండువగా కాశీ విశ్వేశ్వరుడి కల్యాణం

పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 29 : నల్లగొండ ఆర్టీసీ కాలనీలో గల కృష్ణా ఆలయ ఆవరణంలో నెలకొల్పిన కాశీ శివలింగం ప్రతిష్ఠ, శ్రీ కాశీ విశాలక్ష్మి సమేత విశ్వేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు బాలబ్రహ్మానంద శర్మ, కోట నాగరాజు వేద మంత్రోచ్చారణ నడుమ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూ